'ఇగ్నొరెన్స్ ఈజెబ్లిస్' అని ఇంగ్లీషులో ఒక లోకోక్తి...మూర్ఖత్వం వరమతుందా? కళ్లుంటే కాళరాత్రి భయానక దృశ్యాలు చూడవలసి వస్తుందని కళ్లు పోవాలని కోరుకుంటారా? ఏదోఒక నాటికి సృష్టిలో అందాలు చూడగలిగే అదృష్టాన్ని క్షణిక భయానికి శాశ్వతంగా దూరం చేసుకుంటారా?

కుమిలి కుమిలి ఏడుస్తోంది లీల. ఆవిడను చూస్తోంటే నాగుండె తరుక్కుపోతుంది—ఇంత అనర్థానికీ నేనే కారణమా అని అంతరాత్మ నన్ను అడుగడుగునా నిలదీసి అడుగుతోంది—

జ్ఞానను ఆమె మూర్ఖత్వంలో మైను ఉండనిస్తే ఇలా జరిగేది కాదేమో! పనికట్టుకుని చదువు చెప్పాను—అనేక పుస్తకాలు చదివించాను—సొంతంగా ఆలోచించటం అలవాటు చేసాను—

జ్ఞాన చురుకైనది! కొంచెం అందిస్తే చాలు చకచక ముందుకు సాగిపోయేది! అయితే ఒకనాడు జ్ఞాన కన్నీళ్లనుచూసి అదిరిపోయాను! ఎప్పుడూ అమాయకంగా నవ్వే ఆ కళ్లల్లో కన్నీళ్లు! అవును! తన పరిస్థితి ఏమిటో తాను అర్థం చేసుకోగలిగితే జ్ఞానకు కన్నీళ్లుగాక మిగిలేదేముందీ?

జ్ఞాన కన్నీళ్లు చూసినరోజునే విచికిత్స మొదలయింది. జ్ఞానమనసు వికసింప చేయటానికి ప్రయత్నించి నేనామెకు చేస్తున్నది ఉపకారమా, అపకారమా, అని...

జ్ఞాన రాజుని తనతో తీసుకుని వెళ్ళిపోయింది!

ఆమాట విన్నక్షణంలో అంతులేని ఆశ్చర్యం కలిగింది—నమ్మలేక పోయాను!

ఛ! జ్ఞాన అలా చెయ్యదు! ఒక్కనాటికీ చెయ్యదు—' అన్నాను నమ్మకంగా...

తనను తాను తెలుసుకున్నాక జ్ఞానలో జీవితంపట్ల ఏదో కసి పెరిగిన మాట వాస్తవమే! కానీ, జ్ఞాన మంచిది! జ్ఞానలో పెరిగిన కసి జ్ఞాననే దహిస్తుంది. కాని మరొకరిని నాశనం చెయ్యదు...

'వదినగారూ! మీ రొక్కసారి రావాలి; లీల తిండీ నీళ్లూ మానేసి ఏడుస్తోంది' ప్రాధేయపడుతూ... బతిమాలుకున్నాడు మా మరిది!

అతని ముఖం చూడలేక తలతిప్పుకున్నాను. జ్ఞాన రాజును తనతో తీసుకుపోయిన మాట నిజమే, అయితే అందుకు

ఈ మహానుభావుడి నిర్వాకమే ముఖ్యకారణం. లీలకోసం బయలుదేరి వెంటనే మా మరిది ఇంటికి వెళ్ళాను—

లీల కొంత అమాయకురాలు! ముఖ్యంగా దేనికీ నోరు మెదపదు కొన్ని కొన్ని సందర్భాల్లో ఇది మంచి లక్షణమే అయినా కొన్ని కొన్ని సందర్భాల్లో ఇదే ప్రాణం మీదికి తెస్తుంది. తన భర్త మాటలకూ చేష్టలకూ, ఈవిడ నోరు కదిపి ఏమీ అనదు ఆ చేష్టలన్నీ ఈవిడకూ అంగీకారమనుకోవాలో, లేక పూర్వకాలపు ప్రతివ్రతల్లోంచి దిగి వచ్చిందనుకోవాలో మాత్రం ఎవరికీ అర్థంకాదు లీల తాన్నై జ్ఞానకు అన్యాయం చెయ్యలేదు కానీ భర్త చేస్తుంటే వద్దని వారించలేదు! ఆస్తి మీద మమకారం లీలకు మాత్రంలేదని ఎలా చెప్పగలం?

నన్ను చూడగానే కౌగిలించుకొని బావురుమంది లీల!

ఒక్కరోజులోనే వెయ్యి లంఖణాలుచేసిన మనిషిలా అయిపోయింది కళ్ళు ఏడ్చి ఏడ్చి బాగా ఉబ్బిపోయాయి.

'నిజమా!' అని ఎవరినీ అడగక్కర్లేకుండానే జ్ఞాన రాజుని తీసుకుని వెళ్ళిపోయిందని అర్థమయింది!

ఎలా చెయ్యగలిగింది జ్ఞాన ఇంత పని! ఎంత ఆలోచించినా జ్ఞాన ఇంత రాక్షసంగా ఉండగలదని అనుకోలేక పోతున్నాను లీల భర్త విషయంలో ఎలాంటి ప్రతివ్రతో పిల్లలవిషయంలోనూ అలాంటితల్లి—పిల్లలు వర్షంలో తడుస్తున్నా గట్టిగా మందలించదు. అడ్డమైన గడ్డీ తింటున్నా అదేమని అడగదు. మీదపడి పీకి పేచీలుపెట్టినా శాంతంగా సహిస్తుంది వాళ్ళ పేచీలు ఎలాంటివైనా మందలించదు సరిగా కొండమీది కోతి కావాలన్నా తెచ్చియ్యటానికే ప్రయత్నిస్తుంది—

అలాంటి లీల రాజును వదిలి ఒక్క రోజు ఉండలేక పోయిందంటే ఆశ్చర్యం లేదు—'అక్కయ్యా! ఇదిగో ఈ ఉత్తరం చూడండి ..' వెళ్ళిపోయూ జ్ఞానవ్రాసిన ఉత్తరాన్ని నాచేతుల్లో పెట్టింది లీల—

'చి సౌ లీలకు,

ఆశీర్వచనము...—నా కొడుకు రాజును తీసుకుని నేను వెళ్ళిపోతున్నాను— మీకు చెప్పినా నామీద ప్రేమచేత వెళ్ళనివ్వరని చెప్పకుండా వెళుతున్నాను — ఎక్కడికో, ఇంకా నిర్ణయించుకోలేదు.

తర్వాత మళ్ళీ వ్రాస్తాను—మరిదిగారిని అడిగానని చెప్పు—

స

అక్కయ్య, జ్ఞాన...'

జ్ఞాన 'నాకొడుకు' క్రింద గట్టిగా గీత గీసింది—అది చూడగానే అంత దుఃఖంలోనూ నాకు చిన్న చిరునవ్వు వచ్చింది—జ్ఞాన ఈపని తప్పకుండా ప్రతీకారం తీర్చుకోవటానికే చేసింది! 'నామీద ప్రేమ చేత వెళ్ళనివ్వరని' అని చెప్పి పొడవటం లోనే అది స్పష్టంగా అర్థమవుతోంది.

జ్ఞాన ఇంత దారుణంగా ప్రతీకారం తీర్చుకోవటానికి సిద్ధమయిందంటే తన మనసు ఎంతగా క్షోభించి ఉండాలో......

తలెత్తి మా మరిదివంక చూసాను—కత్తివేటుకు నెత్తురు చుక్కలేకుండా పాలిపోయి ఉంది ..

'వదిన ఇలా చేస్తుందని ఎప్పుడూ అనుకోలేదు ..' అన్నాడు గొణుక్కుంటున్నట్లు. 'అన్యాయాలను సహించటానికూడా ఒక అంతంటూ ఉంది—' మనసులో అనుకున్నాను—లీల ముఖం చూస్తూ పైకి అనలేక పోయాను .

'బావగారుకూడా వెళ్ళారా?'

నా మరిదిని అడిగాను ..

'అన్నయ్యా!! ఆకొక మనసంటూ ఉందా? వదిన ఎంతచెప్తే అంత!'

ఈసడింపుగా అన్నాడు మామరిది!

అవును! ఆయనకు మనసంటూ లేదు! ఉంటే ఈనాడు జ్ఞాన ఇలా అవస్థపడవలసిన అవసరం వచ్చేదికాదు !

రహీపెళ్ళారు కోదండ రామారావుగారు ఏరికోరి జ్ఞాన ప్రసూనాంబను తన కోడలిగా చేసుకుంటానన్నారు—

జ్ఞాన పెద్ద అందగత్తె కాకపోయినా అనాకారి కాదు— సంపన్నురాలు కాదు—ఏమీ చదువుకోలేదు—అలాంటి జ్ఞానను అంత సంపన్నుడు కోడలిగా వరిస్తే ఒక్కరు కూడా 'ఎంత అదృష్టం!' అనలేదు! అంతా 'అయ్యోపాపం!' అన్నారు— కారణం జ్ఞానను చేసుకున్న శేషశాయి పట్టి అప్రయోజకుడు—వెర్రి బాగులవాడు!

'ఏదేలాఉన్నా, కలిగినింట్లో పడింది సుఖపడుతుంది—'అని కన్నీళ్ళు తుడుచుకున్నారు తల్లిదండ్రులు—

కానీ, కలిగినింట్లో పడ్డ జ్ఞాన పొందిన సుఖాలేం లేవు!

ఒక మహాసత్రంలా ఉండే ఆ యింట్లో వంటలక్క స్థానం లభించింది జ్ఞానకు—మామూలు వంటలక్కలకు ఒకప్పుడు కాకపోతే ఒకప్పుడైనా కాస్త తీరిక ఉంటుంది—కానీ, జ్ఞానకు రాత్రి పదయినా పని తెరిపి కాదు—

వెర్రిబాగుల వాడి పెళ్ళానికి, చీరలు, జాకెట్లు నగలూ పువ్వులు ఎందుకని దూరం ఆలోచించి అవేవీ ఆవిడ దరిదాపులకు రాకుండా జాగ్రత్తపడ్డారు—ఏమాట కామాటే చెప్పకోవాలి ... అంతా కారులో వెళ్తున్నప్పుడు మాత్రం ఆవిడను కూడా తీసికెళ్ళేవారు! మరి ఆడపడచుల పిల్లలకు మూతులూ, ముక్కులూ తుడవటానికి ఎవరో ఒకరు కావద్దూ?!

కోడలిగా ఆఇంట్లో అడుగు పెట్టిన నేను ఆవిడ పరిస్థితి చూసి నిర్ఘాంతపోయాను. అన్నింటికంటె ఆవిడ ముఖం మీది చెక్కు చెదరని చిరునవ్వు నన్ను ఆశ్చర్యపరిచేది! ఆవిడను చూసి నేను బాధపడుతున్నాను. నామాత్రం కూడా ఆవిడకు బాధగా లేదా?

ఆవిడను ఎలాగైనా చదివించాలని పూనుకున్నాను. సాధించగలిగాను ఆవిడ మెట్రిక్ పాసయింది. కనిపించిన ప్రతి పుస్తకమూ చదవసాగింది. కానీ పెదవుల మీది చిరునవ్వు మాత్రం మాయమయింది. బాధను లోలోపల బిగించుకున్నట్లు పెదవులు లోపలకు ముడుచుకున్నాయి

అమాయకంగా చూసే కళ్ళు ఆరాటంగా శూన్యంలో ఏదో వెతుక్కోసాగాయి

నాలోనూ ఆరాటం రగిలింది. ఈవిడ మానాన ఈవిడ సుఖంగా బ్రతుకుతోంటే లేనిపోని సంఘర్షణ ప్రవేశపెట్టానా ?

ఇదివరకు పూవులు ఎవరైనా ఇస్తే ఇచ్చిందేచాలని పెట్టుకునే జ్ఞాన పూలు పెట్టుకోవటమే మానేసింది. పెళ్ళిళ్ళకూ పేరంటాలకూ అరువు చీరలతో ఆనందంగా వెళ్ళే వ్యక్తి పంతం పట్టినట్లు పాతచీరలతోనే తయారయ్యేది !

బ్రతుకు మీద కసితో తనను తానే హింసించుకొంటున్న ఆ దురదృష్టవంతురాలిని చూసి నా మనసు విల విల లాడేది! కానీ, నేను మాత్రం ఏం చెయ్యగలను ?

LITQUIZ NO. 91 — 1972 — NEW YEAR BUMPER

Rs. 1,15,000

1ST PRIZE Rs. 70,000 | UPTO 2 ERRORS Rs. 25000 | 4th COUPON FREE | CLUES-DUET (LAST 2 CLUES CORRECT IN 4TH COUPON) Rs. 20,000

లిట్ క్విజ్ కొటేషనులన్నియు రచయితల రచనలనుండి గ్రహింపబడినవి. అవి నేనికనే పూర్తి అర్థములు గలవి. ఒక్కొక్క క్లూకు మూడు పదములు అక్షర క్రమమున యేర్పాటుచేయబడినవి. మొదటి రెండు పదముల యొక్క అక్షర క్రమమున క్లూలన్నియు యేర్పాటుచేయబడినవి. లిట్‌క్విజ్ వీక్లీ అఫిషియల్ సొల్యూషనుతో రచయితల పేర్లు, వారి రచనల పేర్లు ప్రకటించబడును.

ఏజెంట్లు: క్యాష్ రశీదులు, ఎంట్రీ ఫారములు & లిట్‌క్విజ్ వీక్లీలు ఈ ఏజెంట్ల వద్ద లభించును.

మద్రాసు — స్టార్ న్యూస్ ఏజెన్సీ, 186, బ్రాడ్వే కార్నర్.

హైదరాబాదు :— సెవన్ సీస్ (ఫోన్ నెం. 48180) 25, బహదూర్‌పుర కాలనీ.

నెం. 91 : 12 క్లూలు (తెలుగు తర్జుమా)

1 మనం, అపార స్వతంత్ర సంకల్పములు గలిగి, ఉత్సాహకరంగాను దూరదర్శ శక్తితో మన వృత్తులను నియమించుకోగల ప్రాణులమని స్వయంగా మనమే తలంచుకొనుట మనకు ఇష్టం. కాని జీవనమందలి మామూలు ఆకస్మిక ఘటనలు / సంఘటనలు మనం సమ్మతించ సిద్ధమగుట కంటె ఎక్కువగా మనదిశా నిర్ణాణాలయందు ప్రాముఖ్యమును గలిగియున్నవి.

2 బహుదీర్ఘకాలంవరకు క్రింద మునిగిపోయినతరువాత మరల పైకి తలెత్తిన పురాతన మూల్యములందు వార్ధక్యం / కళ కొసం సమాదరణ మరియు శ్రద్ధ ఎంతసార్థకమో అంతహృదయస్పర్శకము అయివున్నది.

3 సౌందర్యం అవసరం కళలయొక్క జనని.

4 ప్రపంచంలో మనుష్యుడు ఎక్కడ దృష్టిని సారించునో అక్కడ సౌందర్యం / ఏకత్వం గలదు.

5. ఇప్పటికీ సభ్యత / సంవిధానత స్వయం నిర్భరతను పొందలేదు.

6 వనితా స్థితి సర్వదా ఆశ్రితం / మిగులుపాటుపడు నదై యున్నంతవరకు ఆమె, సగటున తన స్థితి యందు బాగుగ సంతుష్టిని జెందియుండును.

7 మత భేదములకు / కర్తవ్యములకు ప్రాముఖ్యత ఇవ్వబడినప్పుడు వాటికి దూరంగా తొలగి తప్పించుకొనజూచుట వాటికి అక్కర ప్రాముఖ్యత ఇవ్వబడకపోయినా కూడా గొప్పగా ప్రకటించుట ఎట్టి మూర్ఖత.

8 సమయం, స్థలంతో సంబంధించనిదే అర్థశాస్త్రము / నీతిశాస్త్రము యొక్క ఏ నియమములున్ను సర్వవ్యాపక సత్యము కానేరవు.

9 నిజాయితీ / మానవత ప్రతి జీవిత ధర్మములో భాగమై యున్నది. మరియు ప్రతి సుపరిపాలక రాష్ట్రం జాతి, లేక ప్రజకు పునాదియై వున్నది.

10. కల్పిత గాథలు / అసత్యములు దుర్భరం, ప్రత్యేకంగా అవి మిగుల క్షోభాయమానం లేక భయోత్పాతకర అయినప్పుడు.

11. క్రియారహిత ఆశావాదత / సమాజ వాదత మూర్ఖులకు ఒక తత్వజ్ఞానం.

12. శాంతి మరియు సంపన్నతా యుతమైన సుఖ దినములలోకంటె యుద్ధ లేక ఆర్థిక సంకటముల యందు అధిక తత్పరతతో పథకాలను / దుఃఖ బాధితమును దేశములు వహింప పూనకొంటివి.

No: 91—12 CLUES

(1) We like to think ourselves creatures of boundless free will, carving our careers with vigour and foresight, but the little ACCIDENTS/INCIDENTS of life have more to do with our direction than we care to admit.

(2) Of the old values which after long submergence have again come to the surface, esteem and reverence for AGE / ART is as a moving as it is significant.

(3) BEAUTY / NECESSITY is the mother of the arts.

(4) Wherever man turns his gaze in the universe, there is BEAUTY / UNITY.

(5) As yet no CIVILIZATION / CONSTITUTION has been self-supporting.

(6) So long as the woman's place is consistently that of a DEPENDANT/DRUDGE, she is, in the average of cases, fairly contented with her lot.

(7) It is no use shirking DIFFERENCES/DUTIES when they are emphasized just as it is foolish to magnify them when they are not.

(8) No laws of ECONOMICS / ETHICS are universally true without regard to time or place.

(9) HONESTY / HUMANITY is a part of every surviving religion, and is the basis of every well-governed nation, tribe or people.

(10) LEGENDS / LIES die hard, particularly when they are sensational or shocking.

(11) OPTIMISM / SOCIALISM without action is a philosophy for fools.

(12) Nations take more readily to PLANNING/SUFFERING in times of war or economic crisis than in the palmy days of peace and prosperity.

క్లూస్ డ్యూయెట్

4వ కూపనులో ఆఖరు (11&12) రెండు క్లూలు మీరు కరెక్టుగా ఎన్నుకొనిన, క్లూస్ డ్యూయెట్ బహుమతి రు 20,000 యందు మీరు భాగం పంచుకొనగలరు.

మహార్షత్వమేవరకూ?

వివాహం పేరిట ఆవిడ చిక్కుకున్న విష వలయంలోంచి బయట పడెయ్యటం ఎవరి తరం?

దురదృష్టమో, అదృష్టమో కాని జ్ఞానకు పిల్లలు కూడా లేరు!

అందరి పిల్లలనూ తన పిల్లలుగా చూసి పెంచి పెద్ద చేసిన జ్ఞాన తనకు పిల్లలు లేరని ఏనాడూ బాధ పడలేదు!

మొదటిసారిగా తనకు సంతానం కోసం దుకు జ్ఞాన క్షోభించే అవసరం మా మరిది కల్పించాడు!

బతుకులో మూడువంతులు నిస్సారంగా గడిచిపోయింది. ఆస్తి పంపకాల విషయం వచ్చింది...

'వదినకు పిల్లలు లేరు! అన్నయ్య తదనంతరం ఆ ఆస్తి మళ్ళీ మాకే రావాలి! కావాలంటే వదినకు అర ఎకరమో, ఒక ఎకరమో ఇవ్వండి!' అని ఉదారంగా ప్రకటించాడు మా మరిది...

జ్ఞాన గుండె గుభిల్లుమంది! నిరర్థకమా తన బతుకు!

'పిల్లలు లేకపోతే ఏమయ్యా! ఎవరినైనా పెంచుకుంటుంది.' జ్ఞాన తరఫున ఎవరో అన్నారు.

'ఎవరినో ఎందుకు పెంచుకోవాలి! మా నాన్నగారి ఆస్తి ఎవరికో పోనిస్తానా? కావాలంటే మా పిల్లల్లో ఒకడిని పెంచుకోమను!'

పట్టుపట్టాడు మా మరిది!

లీల తనకున్న ఇద్దరు కొడుకుల్లో ఒకణ్ని వదులుకుంటుందా? ఆ పిల్లవాడికి మాత్రం లీల తన తల్లి అనీ,—జ్ఞాన పెద్దమ్మ అనీ తెలియదా? ఈ దత్తత జ్ఞానకు జరగవలసిన నిజరి అన్యాయం—ఆస్తి దక్కనీయక పోవటానికి తప్ప మరెందుకు?

లక్షణంగా మంత్ర ఘోషలతో దత్తత పూర్తయింది. జ్ఞాన మనస్సులో ఏముందో పైకేమీ అనలేదు.

ఆ తంతంతా ముగిసి పదిరోజులయినా కాలేదు! ఈ కబురు!

లీల గుండె పగిలేలా ఏడుస్తోంది. లీలను దగ్గిరకు తీసుకుని ఓదార్చాను.

'బాధపడకు. జ్ఞాన సంగతి మనకు తెలును, అంత రాక్షసంగా ఉండలేను—' అన్నాను.

దేహపుష్టికి
ఆరోగ్యానికి
గుండిత-డీ గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

వాయిదాలలో ట్రాన్సిస్టర్ 3 BAND

వాయిదాలలో ట్రాన్సిస్టర్ 3 బాండ్ల ఆతిపవర్‌ఫుల్ ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ ధర రూ.165 నెలసరి రు 5/- చొప్పున వాయిదాలలో ఇవ్వడానికి మాలకు పంపగలము
PRICE Rs 165

SOUND SALES
ROOP NAGAR
(31) DELHI-7

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భ పోషణకు, సుఖ ప్రసవమునకు
గర్భరక్షక
దేహపుష్టికి, మలబద్ధకమునకు
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు, రక్తవృద్ధికి
సౌభాగ్య శొంఠి
68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధి గాంచిన ఔషధములు
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-14
ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్
విజయవాడ

మూర్ఖత్వ మేపరమా?

'ఏమోనండీ! అక్కయ్యగారికి మామీద కోపంగా ఉంది–' అంది బేలగా...

'కోపం రావటం అసహజమా?'

మాట్లాడింది లీలఅయినా మామరిది ముఖం చూస్తూ సమాధానం చెప్పాను–

మరిది ముఖం తిప్పుకున్నాడు–లీల కళ్ళు తడుచుకుంది–అవి వెంటనే నిండుకున్నాయి–

'బెంగ పెట్టుకోకు! జ్ఞాన సంగతి మనకు తెలియదా? రెండు రోజుల్లోనే తప్పకుండా ఉత్తరం వ్రాస్తుంది–వెళ్ళి అన్ని సంగతులూ మాట్లాడుకో వచ్చు–' అని వచ్చేసాను...

రెండు రోజులు – వారం రోజులు–పదిహేను రోజులు– నెల రోజులు గడిచి పోయాయి–

జ్ఞానజాడ తెలీలేదు–అసలే సన్నగా ఉండే లీల చీపురుపుల్లలా అయిపోయింది–

లీల ఏమయిపోతుందోనని భయంవేసింది నాకు–మొట్టమొదటి సారిగా జ్ఞానమీద కోపంకూడా వచ్చింది.

లీలావాళ్ల పనిమనిషి వగర్చుకుంటూ వచ్చింది–

'అమ్మగారు మిమ్మల్ని అర్జంటుగా రమ్మంటున్నారు! అంది–

హడలిపోయాను–ఉన్నదాన్ని ఉన్నట్లు బయలుదేరాను...

లీల నేలమీదపడి దొర్లిదొర్లి ఏడుస్తోంది–ఎవరో అపరిచిత వ్యక్తి కుర్చీలో కూర్చొని ఉన్నాడు– నన్ను చూడగానే 'అక్కయ్యా! మన రాజా...' అంటూ బావురుమంది లీల!

లీల వెక్కివెక్కి ఏడుస్తోందేగాని చెప్పలేకపోతోంది...

ఆ అపరిచితవ్యక్తి చెప్పాడు–

'రాజు అవసానదశలో ఉన్నాడమ్మా! చివరిచూపు అందుకోవాలంటే మిమ్మల్ని అర్జంటుగా రమ్మన్నారు జ్ఞానగారు!'

లీల మళ్లీ ఘొల్లుమంది...

'అంత ఎలా ముంచుకొచ్చింది? అసలేం జబ్బు!' నాకూ ఏడుపొస్తున్నా ఎలాగో అడిగాను.

'ఏం చెప్పమంటారమ్మా! ముందు జ్వరం వచ్చింది– మందా? మాకా? అలా గాలికి వదిలేసింది – ఎక్కువైంది–టైఫాయిడ్‌లోకి దింపింది– అప్పటికీ డాక్టర్‌ను పిలవలేదు! 'దత్తుచేసుకున్నంత మాత్రాన వాడు నాకొడుకవుతాడా?...ఎలాపోతేనాకేం?' అంది–మేం హాస్పిటల్లో చేర్పిస్తామన్నా వీలులేదంది–చివరికిప్పుడు ... మీరు త్వరగా బయలుదేరాలి!...' నిర్ఘాంత పోయాను! జ్ఞాన ఇలా తయారయిందా? నేను ఆమెకు కలిగించిన విజ్ఞానం ఇందుకు దారితీసిందా?

లీల కుమిలిపోతోంది–ఆవిడను ఓదార్చటం ఎవరికీ సాధ్యం కావటంలేదు–

'అలా ఏడుస్తూ కూచుంటే ఏం లాభం? లే! లేచి బయలుదేరు!'

అన్నాడు మా మరిది దుఃఖంతో పూడుకుపోయిన గొంతుకతో ..

'ఇదంతా మీరు చేసిందే! దరిద్రపు ఆస్తికోసం బంగారంలాంటి బిడ్డ బలై పోయాడు!'

రోషంగా కసిరింది లీల!

నాకు తెలిసినంతలో ఆవిడ భర్తమాట కెదురు చెప్పటం అదే మొదటిసారి!

ఇంత దారుణమైన దెబ్బ తగిలాక కాని ఆమాత్రం భర్తకు నచ్చజెప్పవచ్చునని తోచలేదు! ఆయన చెప్పిన చిరునామాను బట్టి ఎలాగో అందరం జ్ఞాన ఇంటికి చేరుకున్నాం–

ఎలాంటి దృశ్యం చూడవలసి వస్తుందోనని అందరికీ కాళ్ళూ చేతులూ వణుకుతున్నాయి–

లీలను పట్ట శక్యంకావటం లేదు... మధ్యగదిలో కూర్చుని తాపీగా సిగ అలంకరించు కుంటోంది జ్ఞాన...

'అక్కయ్యగారూ! రాజా ఏడీ! నారాజును నాకు చూపించండి!'

జ్ఞాన కాళ్లమీద వాలిపోయింది లీల— ఆ కాళ్లను నెమ్మదిగా వెనక్కు తీసుకుంది జ్ఞాన...

'కూర్చో! కాఫీ కావాలా?'

అంత నిబ్బరంగా అడుగుతున్న జ్ఞానను చూస్తే ఒళ్ళు మండుకొచ్చింది నాకే!

'నారాజు! ... వాడిని చూపించండి? ఏడీ?'

'ఇంట్లోలేడు! హాస్పిటల్లో ఉన్నాడు— నీరాజు కాదు! నారాజు!'

'కాదు! కాదు! నీరాజు కాదు! నారాజు! నవమాసాలూ మోసి కన్నాను—ప్రాణాలన్నీ

పెట్టుకుని పెంచాను...'

'ఆస్తికోసం నాకు అమ్మావు...'

'కాదు! కాదు! కాదు!'

పిచ్చిదానిలా అరిచింది లీల...

'ఏ హాస్పిటల్లో చేర్చారో చెప్పండి ముందు రాజును చూడాలి!'

'నీరాజు కాదు! నారాజని వప్పుకో! అప్పుడు చెప్తాను!'

'నారాజు...నారాజు...'

ఏడుస్తోంది లీల...

'నీ ఆస్తి నువ్వు తీసేసుకో! నారాజును నాకిచ్చెయ్యి!'

జ్ఞాన తనకేం పట్టనట్లు లేచి కాఫీలు కలిపి అందరికీ అందించింది—

లీల తన కాఫీ ముట్టుకోలేదు...

'ఏ హాస్పిటల్? ఎక్కడ? ఏవండీ! పదండి! వెళ్ళి ఊళ్ళోఉన్న హాస్పిటల్స్ అన్నీ చూసివద్దాం! నడవండి...'

భర్తను కుదిపేస్తోంది లీల—

మా మరిది జ్ఞానవంక అనుమానంగా చూస్తున్నాడు—నాకూ అనుమానం కలుగుతోంది—ఎంతైనా రాజు మరణశయ్య మీద ఉండగా ఇంత నిబ్బరంగా జ్ఞాన ఉండదు! ఉండలేదు...

చేతిలో రకరకాల బొమ్మలు పట్టుకుని శేషశాయితో కలిసి వచ్చాడు రాజు—

మమ్మల్ని చూసి ఆశ్చర్యపోయాడు ...

'అమ్మ! నాన్నగారు! పెద్దమ్మ! అంతా వచ్చారు! ఎప్పుడొచ్చారు?' అన్నాడు సంబరంగా ... అంతలో జ్ఞాన దగ్గిరకి వెళ్ళి తను కొన్న బొమ్మలన్నీ చూపించసాగాడు—

నాకు అంతా అర్థమయింది—

లీలకు తెరిచిన నోరు తెరిచినట్లే ఉంది.

'నా పని అయిపోయింది ఈవిడ విషయమంతా వివరించి ఈ కాస్త సాయం చెయ్యమంటే 'సరే!' అన్నాను—' అని కండువా దులిపి భుజం మీద వేసుకుని వెళ్ళిపోయాడు క్రొత్తాయన—

లీల పిచ్చిదానిలా రాజుని దగ్గిరకు లాక్కుని ఊపిరాడకుండా కౌగిలించుకుని ముద్దుపెట్టుకో సాగింది — రాజు ఉక్కిరిబిక్కిరయి విడిపించుకుని 'ఏవిటమ్మా!' అన్నాడు చిరాగ్గా.

'రాజా! ఇంకెప్పుడూ నన్ను వదిలిపెట్టి ఉండకురా! నువ్వు లేకుండా నేను బ్రతకలేనురా!'

వాడు చిరాకుపడుతున్నా ఆర్తిగా కౌగిలించుకుని కన్నీళ్ళు పెట్టుకుంది లీల! దుర్భర దుఃఖం గడిచిన తరువాత కలిగిన ఉప్పెనలాంటి ఆనందంలో పొంగిన కన్నీళ్ళు...

'నా అదృష్టం బాగుంది కనీసం మెట్రిక్ పాస్ కాగలిగాను—ఎక్కడ పంతులమ్మ పని చేసినా పొట్టగడవక పోదు? మీ ఆస్తి వద్దు. మీ బిడ్డా వద్దు—తీసికెళ్ళండి!'

మరిది ముఖంలోకి తృణీకారంగా చూసి అంది జ్ఞాన...

అందరమూ ఆరోజే బయలుదేరాము — బయలుదేరే ముందు జ్ఞాన మెడచుట్టూ చేతులువేసి 'నువ్వూ రావా పెద్దమ్మా!' అన్నాడు రాజు—

చివ్వున కళ్ళలో నీళ్ళు చిమ్మగా చటుక్కున నిగ్రహించుకుని 'వస్తానురా! నిన్ను చూడకుండా ఎలా ఉంటాను! అప్పుడప్పుడు వస్తాను.' అంది జ్ఞాన—

'బిడ్డల తల్లివి— జ్ఞానకు అన్యాయం జరగనీయకు—' అన్నాను లీలతో రహస్యంగా...

మూర్ఖత్వం వరమా? కాదు! జ్ఞాన పొందిన విజ్ఞానం ఆమెను సంఘర్షణకు లోను చేసి ఉండవచ్చు! ఆమె మనసు విపరీతంగా మథనపడి ఉండవచ్చు—కానీ ఆ విజ్ఞానమే ఒక మాతృమూర్తి దుఃఖాన్ని చూడలేక తన హక్కు త్యాగం చెయ్యగలిగే శక్తి నిచ్చింది—

తనను సర్వనాశనం చెయ్యాలనుకున్న వారి బిడ్డను అపురూపంగా లాలించి బుజ్జగించే మమత నిచ్చింది...

బాధలతో నైనాసరే! మనిషి మనిషిలా బ్రతకాలి!

తరువాత మా మరిది బావగారి ఆస్తిని వాళ్ళకు స్వాధీనం చేసినట్లు తెలిసింది —

తన పాతివ్రత్యాన్ని కొద్దిగా తగ్గించుకుని లీల కూడా భర్తతో ఒక్క మంచి పని చేయించ గలిగింది.

ధన్యురాలు జ్ఞాన! ●